# Italcementi Group











## శాసనాత్మక విలువలు

ఇటాల్‌సిమెంటి గ్రూప్ కోసం ఏర్పరచిన ఈ శాసనాత్మక విలువలు, గ్రూప్ యొక్క పరిపాలక మోడల్‌లోని ప్రాథమిక సూత్రాలను వివరిస్తాయి. ఈ సమయంలోనే ప్రతి ఉద్యోగి యొక్క వ్యక్తిగత నీతి మరియు కంపెనీ నియమాలు కలసికట్టుగా, కార్పొరేట్ అభివృద్ధికి మూలంగా వ్యక్తులను నియమిస్తారు.

శాసనాత్మక విలువలు తిరిగి వ్రాయబడవు లేదా అంతకు మునుపే ఇటాల్‌సిమెంటిచే ఆమోదించబడిన ప్రస్తుతం అమలులో ఉన్న పరిపాలక నియమాలపై తిరిగి వ్రాయబడవు. వాస్తవానికి, ఇది ఈ నియమాలలో ఉన్న సామాన్య సూత్రాలను సంక్షిప్తపరిచి, శక్తివంతంగా చేస్తాయి. కంపెనీ మరియు ఈ గ్రూప్‌కు సంబంధించిన స్త్రీలు మరియు పురుషులు నిర్దేశించుకున్న లక్ష్యాలను విశదీకరించే ఫ్రేమ్‌వర్క్ పత్రమే ఇది.

ఈ గ్రూప్ వ్యాపారంతో సంబంధం ఉన్న ఎంతో మంది క్లయింట్స్, సంస్థలు మరియు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్, పోటీదారులు, షేర్ హోల్డర్స్, సరఫరాదారులు, మార్కెట్స్ మరియు ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో, ఉద్యోగస్థుల ప్రవర్తనకు మార్గదర్శకంగా, ఈ పత్రం ఇటాల్‌సిమెంటి గ్రూప్ యొక్క నీతి సంబంధిత సాధారణ సూత్రాలతో రూపొందించబడిన ఈ శాసనాత్మక విలువలు మేము నిర్దేశించిన లక్ష్యాలను వివరిస్తాయి.

- కంపెనీ నిర్వహణలో స్టేక్‌హోల్డర్స్ మరియు మార్కెట్ల పరస్పర సంబంధాలలో **నీతి, న్యాయం, సత్యనిష్ఠ, పారదర్శకత మరియు పరస్పర గౌరవం;**
- విలువలు సృష్టించడానికి మరియు అవకాశాలను విస్తరించుకోవడానికి **సంభాషణ మరియు సంఘం అవసరాలను వినిపించుకోవడం;**
- వ్యక్తి యొక్క భిన్నత్వం, సంస్కృతి గుర్తింపు, **ప్రొఫెషనల్ అభివృద్ధి మరియు వ్యక్తిగత భద్రతను సంరక్షించడం;**
- సహజ ప్రకృతికి అనుసంధానంగా ప్రతి పరిశ్రమను రూపొందించి సృజనాత్మక పద్ధతిలో సహజ **వనరులను కాపాడుకుంటూ** పునరుత్పత్తికి అనువుగా ఉండే శక్తి సంపదలను వాడుకొనుట;
- **పారిశ్రామిక అభివృద్ధి** మరియు **నిలువ గల అభివృద్ధిని లక్ష్యంగా కొత్తదనాన్ని పెంపొందించడం;**

గ్రూప్ ఉద్యోగులందరికి శాసనాత్మక విలువలు పంచబడినవి, తద్వారా సంస్థ మొత్తం వాటిలో పాలు పంచుకోవడం, వాటి ఆచరణలో, ఒకటిగా చేయండంలో లేదా తిరిగి ఏర్పాటు చేయడంలో చురుకైన పాత్ర పోషించడానికి సహకరిస్తాయి.

Giampiero Pesenti
Italcementi Group Chairman

*Bergamo, July 2006*

యునైటెడ్ నేషన్స్ యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, ది ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ స్టాండర్డ్స్ మరియు ఎస్ఏ 8000 స్టాండర్డ్ లాంటి ఫండమెంటల్ ఇంటర్నేషనల్ రిఫరెన్స్ స్టాండర్డ్స్ ద్వారా ఇటాల్‌సిమెంటి గ్రూప్ యొక్క శాసనాత్మక విలువలు ప్రేరణ పొందాయి. గత కొన్ని సంవత్సరాలుగా గ్రూప్ ఏర్పాటు చేసుకున్న ముఖ్య పరిపాలక నియమాలు మరియు సూత్రాల ఆధారంగా, ముఖ్యంగా నడవడిక, నీతి నియమం మరియు (అంతర్గత విషయాలలో) నడవడిక సూత్రాల ఆధారంగా, ఇటాల్‌సిమెంటి గ్రూప్ శాసనాత్మక విలువలు రూపొందించబడ్డాయి.